## ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




ఈరోజుప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా తిరుపతి లోని లిఎస్ వి ఆర్ ఆర్ జి జి హెచ్ ఆసుపత్రిలి ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిఎం, హెచ్ ఓ డా. వి. బాలకృష్ణ నాయక్లి పాల్గొన్నారు. అలాగే లిమెడికల్ సూపరింటెండెంట్ డా. బి. మనోహర్, లిలిపెడియాట్రిక్స్ విభాగాధిపతి డా. కిరీటి, లిలిఆర్ వి ఎస్ కే ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రెడ్డి ప్రసాద్లి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఎం, హెచ్ ఓ



మాట్లాడుతూ, ప్రస్తుతం లిఆర్ బి ఎస్ కే-డి ఈ ఐ సిలి ద్వారా లి278 మంది ఆటిజం పిల్లలు నమోదులి అయ్యారని తెలిపారు. లికోవిడ్-19 తరువాత కాలంలో స్క్రీన్ టైమ్ పెరగడం, తల్లిదండ్రులు ఉద్యోగాల్లో ఉండటం వంటి కారణాల వల్ల ఆటిజం కేసులు పెరుగుతున్నాయి అని పేర్కొన్నారు. ఎస్ వి ఆర్ ఆర్ జి జి హెచ్ ఆసుపత్రిలోని లిపెడియాట్రిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఉన్న డి ఈ ఐ సి కేంద్రం ద్వారా పిల్లలకు ఉచితంగా పరీక్షలు, గుర్తింపు (ఎర్లీ ఐడెంటిఫికేషన్), ప్రారంభ దశలో చికిత్స ( ఎర్లీ ఇంటర్వెన్షన్) సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సరైన సమయంలో గుర్తించి లిలినిరంతర థెరపీలి అందిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని, లిస్క్రీన్ టైమ్ తగ్గించి బయట ఆటలు ప్రోత్సహించాలనిలి సూచించారు. మెడికల్ సూపరింటెండెంట్ డా. మనోహర్ మాట్లాడుతూ లిఆటిజం ఒక వ్యాధి కాదు, ఇది ఒక అభివృద్ధి సంబంధిత పరిస్థితి అని తెలిపారు. పిల్లలను ప్రారంభ దశలో గుర్తించి సరైన శిక్షణ, థెరపీ అందిస్తే సాధారణ జీవితానికి దగ్గర చేయవచ్చునిలి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ ద్వారా ఆటిజంపై సమాజంలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు సూచనలు: పిల్లలతో రోజూ సమయం గడపాలి – మొబైల్, టీవీ వినియోగం తగ్గించాలి –బయట ఆటలు ప్రోత్సహించాలి – సమస్యలు కనిపిస్తే వెంటనే డి ఈ ఐ సి ను సంప్రదించాలి – నిరంతర థెరపీ ద్వారా మంచి అభివృద్ధి సాధ్యము.

## శెట్టిపల్లి భూ వివాదం పరిష్కారం అనంతరం భూముల్లో లేఅవుట్ సిద్ధం చేసి ప్లాట్లకు 'వ-డిప్' ద్వారా నెంబర్లు కేటాయింపు.

**ఏప్రిల్ 10, 2026 నుంచి ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం**
**ప్లాటుదారులు సమర్పించే డాకుమెంట్లను ఆధార్ వివరాలతో సరిపోల్చి ముందస్తుగా పరిశీలించాలి**
**:జాయింట్ కలెక్టర్ గోవిందరావు సూచన.**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



శెట్టిపల్లి భూ వివాదం పరిష్కారమైన అనంతరం ఆ భూముల్లో లేఅవుట్ సిద్ధం చేసి, సంబంధిత ప్లాట్లకు 'వ-డిప్' విధానంలో ప్లాట్ నెంబర్లు కేటా యించామని జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు తెలిపారు. బుధవారం సాయంత్రం తుడా కార్యాలయ సిబ్బందికి రిజిస్ట్రేషన్ ప్రక్రియపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.... ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను 10 ఏప్రిల్ 2026 నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో సమావేశం నిర్వహించామన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ప్లాటుదారులు సమర్పించే డాకుమెంట్లు, ఆధార్ కార్డులోని వివరాలతో సరిపోల్చి ముందస్తుగా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. అలాగే ప్లాటుదారునికి కేటాయించిన కేటగిరీ నెంబరు, 'వ-డిప్' ద్వారా కేటాయించిన ప్లాట్ నెంబరు, ప్లాట్ సరిహద్దులు తదితర వివరాలు సమగ్రంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు. అన్ని వివరాలు సక్రమంగా ఉన్నట్లు ధృవీకరించిన తరువాత కేటాయించిన రిజిస్ట్రార్ కార్యాలయానికి డాకుమెంట్లు సమర్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తుడా ఉపాధ్యక్షులు, భూసేకరణ అధికారి సుజనా, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, ప్రణాళిక అధికారి దేవి కుమార్, సుపీరిడెంట్ ఇంజనీర్రవీంద్రయ్య , తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లకూరులో 'ఉపాధి' రచ్చ .. ఫీల్డ్ అసిస్టెంట్ పక్షపాతంపై కూలీల ఆగ్రహం

**- ప్రశ్నించిన విలేకరిపై ఫీల్డ్ అసిస్టెంట్ సాలి అన్నపూర్ణ బెదిరింపులు.**

ప్రజా భూమి ప్రతినిధి పెళ్లకూరు.

పేదలకు వంద రోజుల పని కల్పించి వారి కడుపు నింపాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పెళ్లకూరు గ్రామంలో రాజకీయ రంగు పులుముకుంది. క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ కూలీల మధ్య చిచ్చు పెడుతున్నారు.గ్రామంలో మొత్తం నాలుగు ఉపాధి హామీ గ్రూపులు ఉన్నాయి. సాధారణంగా కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో అన్ని గ్రూపులకు సమానంగా పనులు కేటాయించి, 'మెట్లు' పూజ నిర్వహించి పనులు ప్రారంభించాలి. కానీ, ఇక్కడి ఫీల్డ్ అసిస్టెంట్ తనను అంటిపెట్టుకుని ఉండే రెండు



గ్రూపులకు మాత్రమే పనులు చూపిస్తూ, మిగిలిన రెండు గ్రూపులను గాలికొది లేశారు. తమకు పనుల గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, వివక్ష చూపిస్తు న్నారని బాధిత కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవాలను తెలుసుకునేందుకు ప్రయత్నించిన విలేకరిపై ఫీల్డ్ అసిస్టెంట్ సాలి అన్నపూర్ణ ఆగ్రహంతో ఊగిపోయారు. సమస్యను వివరించాల్సింది పోయి, రిపోర్టర్ను బెదిరించే ధోరణిలో మాట్లాడటం చర్చనీయాం శమైంది. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు ఉన్న మీడియా ప్రతినిధులను ఇలా అధికార బలంతో బెదిరించడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.ఉపాధి హామీ పథకం పేదలకు జీవనాధారం. అలాంటి పవిత్రమైన పథకాన్ని పక్షపాతానికి వాడుకోవడం తగదని గ్రామస్తులు అంటున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ తీరుపై ఉన్నతాధి కారులు విచారణ జరిపి, తక్షణమే అందరికీ సమానంగా పనులు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా తిరుపతిలో అవగాహన ర్యాలీ -- చిన్నారుల అభివృద్ధిపై నిపుణుల సూచనలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ఈరోజు ప్రపంచ ఆటిజం దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని బటర్ఫ్లై సంస్థ మరియు అమ్ ఏరా చిన్న పిల్లల ప్రత్యేక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహిం




చబడింది. చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పవన్ మరియు డాక్టర్ అనూష నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ర్యాలీని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ రెడ్డప్ప జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం తిరుపతి మున్సిపల్ పార్కులో జరిగిన కార్యక్రమంలో తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష మరియు తిరుపతి రూయా ఆసుపత్రి సూపరింటెండెంట్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మనోహర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ చిన్నపిల్లల అభివృద్ధి, వారి శ్రేయస్సు మరియు మేధస్సు పెంపొందించేందుకు పలు ముఖ్య సూచనలు చేశారు. డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి నగర అభివృద్ధిపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ ప్రవీణ్ మరియు అనుష్కను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్కాట్ కృష్ణ, గోపీనాథ్, రోటరీ క్లబ్ సభ్యులు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు, ఇతర స్వచ్ఛంద సంస్థలు పాల్గొని ర్యాలీకి మద్దతు తెలిపారు.అనంతరం డాక్టర్ మనోహర్, డాక్టర్ పవన్ మరియు డాక్టర్ అనూషలను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం ద్వారా ఆటిజంపై సమాజంలో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు.

## వృద్ధుల కోసం సేవా కార్యక్రమం -- (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో అన్నవితరణ, వస్త్రాల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు.




బంగారుపాలెం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో భాగంగా అక్కడికి వచ్చిన వృద్ధా




ప్యంలో ఉన్న పురుషులు, మహిళలు, అవ్వలు, తాతలకు అన్నవితరణ నిర్వహించడంతో పాటు చీరలు, టవల్స్ మరియు ఇతర వస్త్రాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర నాయకత్వం వహించగా, దాదాపు 60 మంది వృద్ధులకు సహాయం అందించబడింది.ఈ సేవా కార్యక్రమంలో మోనిషా, వెంకటరమణ, అశోక్, శంకర్ నాయుడు, మొగిలిష్, ధరణి, సుందరాజ, రెడ్డప్ప, జై చంద్ర, హేమచంద్ర, జిలాని, పి .వెంకటేష్, చిట్టిబాబు, వెంకటేష్ రెడ్డి మరియు (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే స్థానిక వృద్ధులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.సమాజంలోని బలహీన వర్గాల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలను (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగించేందుకు కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## అమరావతికి చట్టబద్ధత హర్షణీయం తలపా దామోదరం రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి.



తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి పార్లమెంట్ నందు చట్టబద్ధత కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిందని, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్ . పార్లమెంట్ నందు తెలియజేశారని, రాజధాని పట్ల కాంగ్రెస్ వైఖరి సుస్పష్టం అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్ట హామీ ల్లోని ప్రత్యేక హోదా కల్పించాలని, అమరావతిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తిస్థాయి నిధులు ఇవ్వాలని, పారిశ్రామిక ప్రోత్సాహకాలు కల్పించి రాష్ట్ర పురోగాభివృద్ధికి తోడ్పాటును అందించాలని ప్రత్యేక హోదా వల్ల రాష్ట్రానికి ఆర్థిక స్థిరత్వం ఏర్పడుతుందని అభివృద్ధికి దోహదమవుతుందని తెలిపారు.

## కోట్ల ఆదాయం... కానీ అభివృద్ధి ఎక్కడ?

**-- తిరుచానూరు పంచాయతీపై ప్రజల ఆవేదన.**

ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు.



రాష్ట్రంలో అత్యధిక ఆదాయం సమకూరే పంచాయతీలలో ఒకటైన తిరుచానూరు నేడు నిర్వాహక లోపాలతో వెనుకబడుతున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ ప్రభావం కారణంగా అభివృద్ధి పనులు నిలిచిపోయినట్టు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధా నంగా పార్కింగ్ టెండర్లు, చెరువుల వేలం, జీఎస్టీ బకాయిల వసూళ్లలో స్పష్టమైన అలసత్వం కనిపిస్తున్నదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ఏడాది పార్కింగ్ టెండర్ ద్వారా రూ.3.5 కోట్లకు పైగా ఆదాయం వచ్చినప్పటికీ, ఈ ఏడాది కొత్త టెండర్ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అదేవిధంగా, జీఎస్టీ బకాయిల వసూళ్లలో కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు.ఇక దామినేడు, నందిగుంట చెరువుల విషయంలో కూడా పారదర్శకత లోపించిందని విమర్శలు ఉన్నాయి. గతంలో వేలం ద్వారా ఆదాయం వచ్చే ఈ చెరువులు ప్రస్తుతం రాజకీయ నేతలకు అనుకూలంగా కేటాయించబడ్డాయనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. దీనివల్ల పంచాయతీకి రావాల్సిన లక్షల రూపాయల ఆదాయం కోల్పోతున్నట్టు సమాచారం.పంచాయతీ అధికారుల ప్రకటనలు, వాస్తవ పరిస్థితులు మధ్య తేడా ఉండటం ప్రజల్లో అనుమానాలను పెంచుతోంది. ఒకవైపు బాధ్యతలు ఇతర శాఖలపై మోపడం, మరోవైపు చర్యలు తీసుకోకపోవడం పరిపాలనపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.తిరుచానూరు పంచాయతీలో పారదర్శకతను తీసుకురావాలని, పెండింగ్ ఆదాయ వనరులను సక్రమంగా వినియోగించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.అభివృద్ధి కోసం వచ్చిన ఆదాయం ఎవరి చేతుల్లో చిక్కుకుందో? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

## శాశ్వత రాజధానిగా అమరావతి -- విద్యార్థుల ఆనందోత్సాహాలు

**తిరుపతి జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో ఘనంగా సంబరాలు.**


ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతిని పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన శుభ సందర్భంగా, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ . జిల్లా కలెక్టర్, తిరుపతి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా మంగళం ట్రెండ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ . ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమరావతి రాజధాని ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేసి, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అమరావతి రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచి గా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజం, రాష్ట్ర అభివృద్ధి పట్ల అవగాహన పెంపొందించుకొని, భవిష్యత్లో దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి , ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గం ,స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట ప్రసాద్ (నాని) ఆదేశాల మేరకు పాకాల లో జాబ్ మేళా నిర్వహించబడును

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పులివర్తి వెంకటప్రసాద్ (నాని) శాసనసభ్యులు, చంద్రగిరి నియోజకవర్గంలి వారి ఆదేశాల మేరకు సహాయ సహకారాలతో 09-04-2026 తేదీన అనగా గురువారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాకాల, తిరుపతి జిల్లా నందు జరిగే జాబ్ మేళాకు సంబంధించి ఈరోజు పులివర్తి వెంకటప్రసాద్ (నాని) , స్థానిక శాసనసభ్యులు చేతుల మీదుగా లిజాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగినది. ఇందులో భాగంగా జిల్లాలోని పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో, బీటెక్, లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు. తెలియజేశారు తెలియజేశారు. అదేవిధంగా చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం,శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, మరియు చెన్నైలోని 12 బహుళ జాతీయ కంపెనీలలో 860 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. జాబ్ మేళా కు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. అని ఆర్ లోకనాథం గారు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి,తిరుపతి జిల్లా వారు తెలియజేశారు.మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 08-04-2026. ఇతర వివరములు కొరకు సంప్రదించండి: 917207389948,9988853335.

## బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి - క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్రీ ధన శేఖర్ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

మనబడి- మన బాధ్యత ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చియ్యవరం ఎన్రోల్మెంట్ డ్రైవ్ 6వ రోజు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ధనశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో



నాణ్యమైన విద్య అందుతుందని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈరోజు 4మంది విద్యార్థిని,విద్యార్థులను ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చియ్యవరం నందు అడ్మిషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చియ్యవరం ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సుహాసిని గంగారావు రాజేంద్ర ప్రసాద్ సుబ్రహ్మణ్యం ,అంగన్వాడి ఉపాధ్యాయురాలు సుజాత. తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వార్డు సభ్యునిగా సేవలందించిన ఎంజి,రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట గ్రామ పంచాయతీ వార్డు సభ్యునిగా సేవలందించిన ఎంజి,రెడ్డి పదవీ కాలం , విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తించి గ్రామ ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సంస్థల





ఎన్నికల్లో ఎంజి,రెడ్డి 567 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించడం గ్రామ చరిత్రలో ఒక విశేషంగా నిలిచింది. తన పదవీకాలంలో గ్రామాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేయడం అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామ ప్రముఖులు, ఆయన సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. వార్డ్ మెంబర్ఎంజి,రెడ్డిని సర్పంచ్ నగేషం మహేష్ బాబు, ఫరీద్ బాబా, రఫీ ఉల్లా, పునీత్ రెడ్డి, శ్రీకాంత్,బాలాజీ యాదవ్ ప్రభు, ఎం ,జి ,రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, గ్రామ పెద్దలు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

